
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 31 మార్చి 2023





'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అందరి సంక్షేమం, అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోడూరులో గురువారం మూడోరోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైసిపి నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, కావల్ రెడ్డి రంగారెడ్డి ఉన్నారు.



బస్తీ'మే'కపాటి సవాల్..!

సింహపురిలో రాజకీయ తుపాన్ సాగుతోంది.. ఇప్పుడు వాయుగుండం ఉదయగిరి వైపు సాగినట్లు కనిపిస్తోంది. రెండు, మూడు రోజుల నుంచి వైసిపి నుంచి బహిష్కరణకు గురైన ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిపై వైసిపి అధిష్టానం పక్కా వ్యూహాంతో వ్యవహరిస్తుంది. ఆయనకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో ఆందోళనలు చేపట్టింది. బెంగుళూరు నుంచి వచ్చిన చంద్రశేఖర్‌రెడ్డి మీడియాలో వైసిపి, ముఖ్యమంత్రి జగన్, సజ్జల రామకృష్ణారెడ్డిపై విరుచుకుపడుతున్నారు. ఇటీవల కొందరు నేతలు ఉదయగిరి వస్తే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని చెప్పులతో కొడతామంటూ హెచ్చరించారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఆయన గురువారం సినిమా స్టైల్‌లో ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీవేసుకొని కుర్చున్నారు. "ఎవరు వస్తారో రండిరా " అంటూ సవాల్ విసిరారు. ఉదయగిరిలో కొంత టెన్షన్ వాతావరణ నెలకొంది.

- బస్టాండ్ సెంటర్‌లో హల్‌చల్
- ఉదయగిరిలో హైటెన్షన్
- వైసిపి అధిష్టానం ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి నుంచి బహిష్కరణకు గురైన ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపిపై ఒంటికాలిపై లేస్తున్నారు. 2024 ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా చంద్రశేఖర్‌రెడ్డికి చెప్పినప్పటి నుంచి ఆయన అసంతృప్తిలో ఉన్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎంఎల్‌సీ కోటా ఎంఎల్‌ఎ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. టిడిపి అభ్యర్థి అనూరాధ గెలిచింది. ఆరోజు విజయవాడ నుంచి నేరుగా బెంగుళూరు వెళ్లారు. తన కుమార్తె పరీక్షలు ఉండటంతో ఆయన అక్కడే ఉండిపోయారు. వైసిపి అధిష్టానం మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇదే అదునుగా భావించిన ఆయన వ్యతిరేకులు రెచ్చిపోయారు. మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి బెంగుళూరులో ఉంటున్నారు. గత శుక్రవారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో సుబ్బారెడ్డి తన అనుచరులతో హల్‌చల్ చేశారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని అసభ్య పదజాలంతో తిట్టడంతోపాటు, ఉదయగిరి వస్తే చెప్పులతో కొడతామంటూ హెచ్చరించారు. వైసిపి నుంచి బయటకు వచ్చడంతో ఇక్కడ నుంచి టికెట్ ఆశిస్తున్న నేతలు చంద్రశేఖర్‌రెడ్డిపై రెచ్చిపోయారు. నెల్లూరు ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌యాదవ్ విమర్శలు చేశారు. ఉదయగిరిలో ఏం జరుగుతుందోనని ఆసక్తి ప్రజల్లో నెలకొంది. మూడు రోజుల క్రితం మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మర్రిపాడు వచ్చారు. మీడియా ఇంటర్వ్యూలతో వాతావరణ వేడెక్కింది. ఏమాత్రమూ భయపడకుండా ప్రభుత్వం, సిఎం పై విమర్శలు చేస్తున్నారు. ఇదే క్రమంలో వైసిపి అధిష్టానం ఆయనను కట్టడి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే ఎస్‌సి, ఎస్‌టి కేసులు పెట్టాలంటూ ఆదేశాలు జారీ చేసినంత మేకపాటి ఆరోపిస్తున్నారు. ఒక్కసారిగా ఉదయగిరి అంశం రాష్ట్ర స్థాయిలో చర్చనీ యాంశమైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోనని అందరి చూపు ఉదయగిరి వైపు చూస్తున్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జ్, పోస్టు కోసం ఆపార్టీ నేతలు క్యూ కడుతున్నారు. ఎవరు ఎక్కువ మాట్లాడితే వారికి అధిష్టానం టికెట్ ఇస్తుందని ఆశపడుతున్నారు. అందుకే సుబ్బారెడ్డి గత కొంత కాలంగా మేకపాటిపై విమర్శలు చేస్తున్నారు. మేకపాటి వ్యతిరేకంగా వైసిపి అధిష్టానం పక్కా వ్యూహాంతో వ్యవహరిస్తుంది. ఆయనను ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుంది.



ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో కుర్చీలో కూర్చొని సవాల్ విసురుతున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ఉదయగిరి సెంటర్‌లో హల్ చల్..!

రాజకీయల్లో విమర్శలు సహజం. మీ ఊరికొస్తా....మీ సెంటర్ కొస్తా....నన్ను రమ్మంటావా ? నువ్వు వస్తావా ? అంటూ విమర్శలు చేసుకుంటారు. ఇటీవల వైసిపి నేత చేజర్ల సుబ్బారెడ్డి ఉదయగిరి సెంటర్‌లో మేకపాటికి సవాల్ విసిరారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం ఉదయగిరి సెంటర్‌కు తన అనుచరులతో వెళ్లారు. కుర్చీ తెప్పించుకొని అక్కడే కుర్చున్నారు. " ఎవరు రా నన్ను వస్తే తరిమి కొడతానంది...దమ్ముంటే రండి...ఉదయగిరిలో అభివృద్ధి చేసింది నేను. నాలుగు సార్లు ఎంఎల్‌ఎని తాడు బొంగరం లేని వాళ్లు నన్ను విమర్శిస్తున్నారు. " అంటూ హల్‌చల్ చేశారు. కొద్దిసేపు అక్కడ ఏం జరుగుతుందో ఎవరికి తెలియలేదు. మేకపాటి అనుచరులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. ఈ పరిణామాలు పూర్తిగా ఉదయగిరిలో వేడెక్కాయి. మేకపాటి రాజమోహన్‌రెడ్డి సహకారం లేకపోవడంతో ఎవరి మద్దతు ఉండదనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. వైసిపి అధిష్టానం ఓ వైపు ఆపార్టీ నేతలను, మరో వైపు పోలీసులను ఆయనకు వ్యతిరేకంగా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. పరిణామాలు ఇలా ఉంటే ఆయనను ఏదొక కేసు పెట్టి అరెస్ట్ చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి అధికార్ని ప్రయోగిస్తుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణ నెలకొంది. మేకపాటితో ఎవరు కలిసి వస్తున్నారు. వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయి. వ్యతిరేకిస్తే ఏం ఉపయోగం అనే కోణంలో నేతలు, కార్యకర్తలు ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి. ఈ పరిణామాలు జిల్లాతోపాటు, రాష్ట్ర వ్యాపితంగా చర్చనీయాం శమయ్యాయి.



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

అంబాపురంలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు, అంబాపురం ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. అంబాపురంలోని 12 ఎకరాల స్థలంలో దళితులు గుడిసెలు వేసుకోగా, వాటిని తొలగించేందుకు జేసిబిలతో అధికారులు గురువారం చేరుకోవడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దళితులు వేసుకున్న గుడిసెలను జేసిబిలతో తొలగించేందుకు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారని తెలుసుకున్న దళిత సంఘాల నేతల ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు దళిత సంఘాల నేతలను ఐదో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు.వెంటనే అధికారులు ఆ ప్రాంతంలోని గుడిసెలను జేసిబిలతో తొలగించారు. అనంతరం దళిత సంఘాల నాయకులను వారి సొంత పూచీకత్తుమీద విడుదల చేశారు. తమను అన్యాయంగా పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్ళి గుడిసెలు తొలగించడం దారుణ మంటూ దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దళిత సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం ఈ స్థలాన్ని దళితులకు కేటాయించిందన్నారు. స్థలాలు పొందిన వారి వారసులే ఇక్కడ గుడిసెలను వేసుకున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆర్‌డిఓపై జిల్లా అధికారులు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ నేత పందిటి సుబ్బయ్య కోరారు.

1న వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని మాగుంట విగ్రహం, కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్ సమీపంలోని చెన్నయ్ హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్‌లో చెన్నయ్ ప్రాంతానికి చెందిన సిమ్స్ వైద్యశాల డాక్టర్ల సహకారంతో శనివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సెంటర్ నిర్వాహకులు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరానికి సిమ్స్ వైద్యశాలకు చెందిన ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ రోషన్‌కుమార్, న్యూరో సర్జన్ డాక్టర్ ఆర్.సునీల్ హాజరౌతారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యనిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఆస్తమా, ఆయాసం, ఊపిరితిత్తులలో నెమ్ముతో బాధపడుతున్న సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చిన్నయ్య సేవలు మరువలేనివి : సిపిఎం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి -వెంకటాచలం

పార్టీకోసం శ్రమించే వ్యక్తి కామేడ్ర్ అడపాల చిన్నయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. సర్వేపల్లిలో గురు వారం సిపిఎం నాయకులు చిన్నయ్య సంతాపం జరిగింది. ఈ సభలో మూలం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నయ్య తుది వరకూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారన్నారు. మండల మండల పార్టీ, సిఐటియు అధ్యక్షులుగా, కార్య దర్శిగా సేవలందిం చార న్నారు. ప్రజాశక్తి పత్రిక ఏజెంట్‌గానూ ఆయన సేవలం దించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్‌రావు, గోగుల శ్రీని వాసులు, నాయకులు కట్టా సుబ్రమణ్యం, ముంగర చెంచురామయ్య ఇరగాలయ్య తుమ్మతాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన శ్రేణులు

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు

పట్టణంలోని రామమందిరం వెనుక వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు నిర్మాణ పనిని ప్రారంభించారు. రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం బ్రహ్మయ్య, పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ సోమా అరుణ, వార్డ్ మెంబర్ ఆకులూరు అనూరాధ, మండల వైసిపి నాయకులు సోమా భాస్కర్, ఆకులూరు హేమంత్ కుమార్ ఉన్నారు.



బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు :సిఐ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని కష్ణపట్నం సీఐ కె. వేమారెడ్డి హెచ్చరించారు. నేటి నుంచి ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ మ్యాచ్ లను పురస్కరించుకుని గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఐపీ ఎల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యం లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమాలకు పాల్ప డే వారిపై కఠిన చర్యలు తప్ప వని సీఐ స్పష్టం చేశారు.



శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కంచర్ల శ్రీకాంత్‌ను హైదరాబాద్ కూకట్‌పల్లిలో తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి విచ్చేసిన సందర్భంగా తమ మిత్రులు కందుకూరు తెలుగు యువత నాయకులు నన్ను ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు తనకు ఎంతగానో సహకరించారని, వారి సహకారాన్ని జీవితంలో ఎన్నటికీ మరువలేనని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, త్వరలోనే రామరాజ్యం వస్తుందని అది ఎమ్మెల్సీ ఎన్నికలతో వైసిపి పతనం ప్రారంభమైందని తెలిపారు. అనంతరం తెలుగు యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను, ఇంటూరి రాజేష్‌ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికష్ణ, తెలుగు యువత నాయకులు తానికొండ ఆంజనేయులు, పొడపాటి అశోక్, గురుబ్రహ్మం, టీడీపీ నాయకులు అట్లూరి దీపక్ చౌదరి ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి -కందుకూరు :ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని అంకమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని పరిశీలిం చారు. డిఎస్‌పి కె శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు తలపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఆవుల మాధవరావు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, విశ్రాంత ఎంపిడిఒ మాలకొండయ్య పాల్గొన్నారు.



చెన్నారెడ్డిపల్లిలో వైసిపి నాయకుల ఘర్షణ

ప్రజాశక్తి -పొదలకూరు

మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఇరువర్గాల మధ్య అసైన్మెంట్ పొలాల లబ్ధిదారుల ఎంపిక విషయమై గురువారం ఘర్షణ జరిగింది. గత పంచాయతీ ఎన్నికల్లో వైసిపి గ్రూప్, వైసీపీ రెబల్ గ్రూప్‌గా పోటీ చేసిన మాజీ సర్పంచ్ ఆనంద రెడ్డి పై ప్రస్తుత సర్పంచ్ వర్గీయులు సుబ్బారెడ్డి అన్న కొడుకు సురేష్ రెడ్డి దాడికి పాల్పడినట్లు తెలిసింది. పొలం సమస్య ఉన్నందున మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వద్దకు ఆనంద్ రెడ్డి గ్రామస్తులను తీసుకొని వెళ్లారని, కక్షతో ఈ వివాదం చెలరేగి మాజీ సర్పంచ్ ఆనంద రెడ్డి పై సురేష్ రెడ్డి దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఈ దాడిలో ఆనంద రెడ్డికి, ఆయన తమ్ముడు కొడుకు అయిన జితేందర్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

'పది'లో మార్కులు సాధించండి ఇలా..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు అనేక సబ్జెక్టులు చదువుతున్నారు. ఏయే పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే అంశంపై అనేక అపోహాలు ఉంటాయి. ఎలా పరీక్షలు రాస్తే, మంచి మార్కులు సాధించొచ్చో అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగు పరీక్షలు ఎలా రాస్తే, ఎలాంటి మార్కులు వస్తాయో విద్యార్థులందరూ గ్రహించాలి.. పరీక్షల సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే విషయం ముఖ్యమైందే..

తెలుగు పరీక్ష విధానం ఇలా ఉంటుంది..

ప్రశ్నాపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.మొదటి విభాగంలో 32 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. గద్యభాగం నుంచి ఏవైనా రెండు పద్యాలను ఇచ్చి అందులో ఒక పద్యానికి ప్రతి పదార్థం రాయాలి. దీనికి ఎనిమిది మార్కులు ఉంటాయి. ఏమైనా రెండు పద్యాలను ఇచ్చి ఒక పద్యానికి పదభంగం లేకుండా పూరించి పద్య భావం రాయాలని అడుగుతారు.దీనికి ఎనిమిది మార్కులు కేటాయించారు. రామాయణంలోని ఆరు ఖండాలలో ఏదేని ఒక ఖండ నుంచి నాలుగు సంఘటనలు ఇచ్చి వాటిని వరుస క్రమంలో రాయాలని అడుగుతారు.దీనికి ఎనిమిది మార్కులు ఇవ్వబడ్డాయి. ఏదైనా ఒక అపరిచిత గద్య పేరాగ్రాపునిచ్చి వాటికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాసినందుకు ఎనిమిది మార్కులు ఉంటాయి.

రెండవ విభాగం నుంచి 36 మార్కులు

ఇందులో నాలుగు లేదా ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయమని ఓ మూడు సంక్షిప్త సమాధాన ప్రశ్నలు ఇస్తారు.ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు చొప్పున 12 మార్కులు కేటాయించ బడ్డాయి.వ్యాస రూప సమాధాన ప్రశ్నలు ఓ ఆరు ఇచ్చి అందులో మూడింటికి ఎనిమిది వ్యాఖ్యలు నుంచి పది వ్యాఖ్యల్లో సమాధానాలు రాయాలి.ఇందుకు ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు చొప్పున ఇరవై నాలుగు మార్కులు కేటాయించారు.మూడు ప్రశ్నలకు ఛాయిస్ ఇచ్చారు.

మూడో విభాగంలో

వ్యాకరణాంశాలకు ముప్పై రెండు మార్కులు కేటాయించ బడినవి. ఇందులో అలంకారాన్ని గుర్తించడం, గణ విభజన గురు లఘువులు గుర్తించడం అది ఏ పద్య పాదమో రాయాలి. అర్థాలు రాయడం, ప్రకృతులు, వికతులు, పర్యాయ పదాలు, పదాలను విడదీసి రాయడం సంధి పదాలను కలిపి రాయడం, సమాసాలు, జాతీయాన్ని గుర్తించి రాయడం, సొంత వాక్యాన్ని రాయడం,ప్రాచీన వాక్యాలను ఆధునిక వాక్యాలుగా గుర్తించి రాయడం, కర్తరీ వాక్యాలు, కర్మణీ ,వ్యతిరేకార్థక,సామాన్య వాక్యాలు తదితర అంశాలపై ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు సమాధానాన్ని రాయడం వలన అందమైన దస్తూరి వలన అక్షర దోషాలు లేకుండా ,కొట్టివేతలు లేకుండా ముఖ్యమైన అంశాలను రాయడం ద్వారా ,కవి పరిచయాలు,సాహిత్య ప్రక్రియలు,నక్షత్రం గుర్తున్న పద్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం వలన వ్యాకరణాంశాలు బాగా సాధన చేయడం వలన తెలుగులో అత్యధిక మార్కులు సాధించొచ్చు.విద్యార్థులు తగినంత విశ్రాంతి తీసుకోవాలి.మానసిక ఒత్తిడికి లోను కాకుండా చూసుకోవాలి. పోషకాహారాన్ని తీసుకోవాలి.ప్రకతి సిద్ధమైన కొబ్బరి నీళ్లను, మజ్జిగను, మంచి నీళ్లను తగినంత తీసుకోవాలి. ఆయా కాలాల్లో లభించే పుచ్చకాయ, కమలా తదితర పండ్లను తీసుకోవాలి.శీతల పానీయాలకు దూరంగా ఉండాలి.ఇంటి వంటలనే స్వీకరించాలి. నూనె పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిది. సాధ్య మైనంత వరకు బయటి ఆహారాన్ని తీసుకోకుండా ఉండాలి.పరీక్షా కేంద్రానికి ఓ గంట ముందుగా చేరుకోవాలి.హాల్ టిక్కెట్ మరచిపోకుండా తీసుకెళ్లాలి.



గుండాల నరేంద్ర బాబు

గుండాల నరేంద్ర బాబు,
తెలుగు ఉపాధ్యాయులు
కెఎన్.ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల,
బి.వి.నగర్, నెల్లూరు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -గుడ్లూరు : రహదారికి ఆకస్మాత్తుగా పందులు రావడంతో గుడ్లూరు నుంచి కందుకూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తున్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన గుడ్లూరు సమీపంలో స్థానిక పెట్రోల్ బంకు వద్ద గురువారం చోటుచేసుకుంది. గాయపడిన మహిళ పేరు సురేఖ పేరు భర్త సుబ్బారెడ్డి కోవూరు దగ్గర నుంచి కనిగిరి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. 108 అంబులెన్స్ ద్వారా కందుకూరు ఏరియా వైద్య శాలకు తరలించారు. భార్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలియజేశారు. కనిగిరికి చెందిన భార్యాభర్తలు కావలి నుంచి కనిగిరి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ

బ్రహ్మయ్యకు పురస్కారం

ప్రజాశక్తి -కందుకూరు : జానపథ కళ రంగానికి సంబంధించి 2020 పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి ద్వారా ప్రతిభా పుర స్కారాల ప్రదానోత్సవం ఈ నెల31న హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ కళా మందిరం తెలుగు విశ్వవిద్యాలయంలో విఆర్ కోటకు చెందిన కిన్నెర బ్రహ్మయ్య అందుకోనున్నారు. జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ కిన్నెర బ్రహ్మయ్యకు అభినందనలు తెలిపారు. కళ్యాణీ భారతి అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి వెంకట శేషయ్య, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ కార్యదర్శి చనమాలకోటేశ్వరరావు, కోశాధికారి గాండ్ల హరిప్రసాద్ తదితరులు బ్రహ్మయ్యకు అభినందనలు తెలిపారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు




నెల్లూరులో కల్యాణమహోత్సవంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని శబరి శ్రీ రామ క్షేత్రం ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు సతీసమేతంగా హాజరయ్యారు. సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడి మాట్లాడారు. నగరంలో 23 ఏళ్లుగా శబరి శ్రీ రామక్షేత్రం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిరాటంకంగా, దిగ్విజయంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు :శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కార్యక్రమం ముత్తరాశిపాలెంలోని కోదండరామస్వామి ఆలయం వద్ద కన్నులపండువగా గురువారం జరిగింది. ఈ మహోత్సవంలో బోడి అంకమ్మ మనవడు అరవింద్, సుప్రజ దంపతులు కళ్యాణ పీటలపై కూర్చున్నారు. నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు లు కోదండ రామస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్స్యకారులు సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు సంఘ సభ్యులు నరసింగరావు, మోసంగి కోటేశ్వరరావు, శ్రీనివాసులు, రమేష్ బాబు, పోతురాజు, గోవిందు ఉన్నారు.

ఉలవపాడు : మండలం చాకిచెర్ల గ్రామస్తుల ఆహ్వానం మేరకు, శ్రీరామనవమి ఉత్సవాల్లో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామస్తులు సుదర్శి శ్రీనివాసులు, కేశవ, తాడితోటి రవీంద్ర, సుదర్శన్ చెన్నకేశవులు, సుదర్శి రామకోటయ్య, రామకష్ణ, సుబ్బారావు, కళ్యాణ్, రాచగర్ల శివకుమార్ పాల్గొన్నారు.



కందుకూరులో...

నవమి వేడుకల్లో 'ఇంటూరి'

కందుకూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత కందుకూరు పట్టణ పరిధిలోని దూబగుంట, కందుకూరు మండలంలోని కోవూరు, పంటవారిపాలెం గ్రామాల్లో వేడుకలకు హాజరయ్యారు.

పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణం జరిగింది. నోటి తిరుపతిరెడ్డి, లక్ష్మి కుమారి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

పూజలు నిర్వహించిన ఎంఎల్ఎ అనిల్

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని స్థానిక విజయమహల్ గేటు ప్రాంతంలో వ్యాపార మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొన్నారు. పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాపువీధిలో సూరిశెట్టి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ వెంకయ్య స్వామి వారికి హెూమం, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.కార్పొరేటర్లు వేలూరు మహేష్, పొట్లూరి రామక్రిష్ణ ఆచారి, రంగనాథస్వామి ఆలయ చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, షేక్ సిద్దిక్ ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న టిడిపి నేత అబ్దుల్ అజీజ్

అబ్దుల్ అజీజ్ పూజలు

శ్రీ రామచంద్రుడి స్ఫూర్తి తో అధర్మాన్ని అణచివేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు , రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్ అన్నారు. గురువారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని రూరల్ నియోజకవర్గ పరిధిలోని రామ్ నగర్, వేమాల శెట్టి బావి వద్ద శబరి శ్రీరామ క్షేత్రం ఆధ్వర్యంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు. మేకల నరేంద్ర రెడ్డి, కనపర్తి గంగాధర్, రమేష్ చౌదరి, శ్రీనాథ్, మిర్చి రవి, మాలేపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




ఉలవపాడులో...



కిందపడిన విద్యుత్ వైరు

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-నెల్లూరు: కరెంటు తీగ తెగి తప్పిన పెను ప్రమాదం నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మూడో బిట్ ప్రాంతంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలమేరకు.. ఓ వీధిలో సాయంత్రం సమయంలో విద్యుత్ సరఫరా ఉన్న తీగ తెగి కింద పడింది. ఆ సమయంలో దాన్ని గమనించిన స్థానికులు ఏ ప్రమాదమూ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.అక్కడే నివాసం ఉంటున్న రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి ఎన్.వి.ఎస్.ప్రసాద్, లైన్ మ్యాన్ సమాచారం అందించారు. వెంటనే లైన్ మాన్ ఆనంద్ సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.



పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న దృశ్యం

గిరిజనులకు విద్యే ఆయుధం

ప్రజాశక్తి-కావలి: గిరిజన విద్యార్థులు విద్యను ఆయుధంగా మలుచుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని"అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం" రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో అయన సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు.కార్యక్రమంలో జి.రవి కుమార్, బి.పుల్లయ్య, వసతి గహ సంక్షేమాధికారి మహేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి: సంయుక్తసేవాసంస్థ అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఉండిగంవారి బజార్, నివాసులు కీర్తిశేషులు మనుబోలు సుబ్బారాయుడు జ్ఞాపకార్థంగా అయన సతీమణి సుభాషిణి కుమార్తె తేజస్విని, కొడుకు లోకేష్, కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో100మందికి పైగా చికెన్ బిర్యానీతో ఆకలితీర్చడం జరిగింది. కార్యక్రమంలో దాతలు వారి కుటుంబ సభ్యులు శ్రీనాథ్, శ్రీకాంత్, కిరణ్, మణి, వరమ్మ, పద్మలు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాత సుభాషిణి తన భర్త సుబ్బారాయుడు జ్ఞాపకార్థంగా పేదలకు ఆకలి తీర్చడం గొప్ప విషయం అని తెలిపారు. సుబ్బారాయుడు మరణం ఆ కుటుంబానికి ఎంతో బాధను మిగిల్చిందని బాధను వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుబ్బారాయుడు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

సవాళ్లు..ప్రతిసవాళ్లు

ప్రజాశక్తి-ఉదయగిరి: "నేను పెట్టిన భిక్షతో నాయకులై వారు నన్ను" నియోజకవర్గాన్ని వదిలి వెళ్లడం చెప్పడం ఏమిటి అని బస్టాండులో కుర్చీలో ఉన్నానని దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తన అతిథి గహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో తనపై చోటా నాయకులు మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఒక పైసా ఖర్చు పెట్టని వారు ఇలా మాట్లాడడం ప్రజలు గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ఏర్పాటు చేసినప్పటి నుంచి తాను ఆ పార్టీ కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అనేక కష్టాలను ఎదుర్కొని పార్టీ కోసం పనిచేస్తే చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నుండి సస్పెండ్ చేయడం సమంజసం కాదన్నారు. ప్రజల్లో గుర్తింపు లేని నాయకుల్ని కూడా నాయకుల్ని చేస్తే వారే తనపై తిరగబడుతున్నారన్నారు. దేవుడు పైనుంచి అన్ని గమనిస్తున్నారని నియోజకవర్గంలో నా దిష్టిబొమ్మలు దగ్ధం చేయుటకు ఎనిమిది మండలాలకు ఒక్కొక్క మండలానికి ఐదు లక్షలు ఇచ్చి ఇలా చేయడం దుర్మార్గమన్నారు. తనపై అవాకులు చవాకులు పేలే నాయకులు కూడా త్వరలో ఇదే దుస్థితి ఏర్పడుతుందని ఎద్దేవా చేశారు. ఉదయగిరి పట్టణ ప్రజలు తనను ప్రేమించినంతగా ఏ నాయకుడిని కూడా ప్రేమించలేరన్నారు. తనకోసం అవసరమైతే ఎంతకైనా తెగిస్తారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఈ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేనిచో నియోజకవర్గ ప్రజలు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు.పోలీసులు మీ దగ్గర ఉంటే ప్రజలు నాకు కవచంలా నిలుస్తారన్నారు. తను ఇక్కడే కుర్చీ వేసుకొని కూర్చొని ఉంటాను ప్రయత్నించి చూడాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మతుజా హుస్సేన్, ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న వైసిపి నాయకులు

నియోజకవర్గం వదిలి వెళ్లిపో..!

ప్రజాశక్తి-ఉదయగిరి: వైసిపి ద్రోహి శాసన సభ్యులు మేకపాటి. చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గం విడిచి వెళ్లిపోవాలని మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే. వినయ్ రెడ్డి హెచ్చరించారు. వైసిపి ఈ మద్దతుగా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా మూలే వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరిలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రంగనాయకుల స్వామి ఆలయం నుండి ఈ ర్యాలీ ఉదయగిరి మెయిన్ బజారు నుండి బస్టాండ్ సెంటర్ వరకు డీజే ర్యాలీ నిర్వహించారు. మేకపాటి. చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గం విడిచి వెళ్లిపో అంటూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిందాబాద్ నినాదాలు చేసి అనంతరం మూలే. వినయ్ రెడ్డి మాట్లాడుతూ తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేయటం మేకపాటికి తగదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ శాసన మండలి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసి పార్టీకి ద్రోహం చేసిన మేకపాటి వెంట ఎవరూ లేరని తెలియ చేసేందుకే ఈ ర్యాలీ ఏర్పాటు చేశామన్నారు. తక్షణమే ఉదయగిరి నియోజక వర్గం విడిచి పెట్టి వెళ్లిపోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు చవి చూడవల సినపరిస్థితి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే మేకపాటి బస్టాండ్ సెంటర్లో బైఠాయించిన సవాల్ విసిరిన అనంతరం మూలే వినయ్ రెడ్డి భోజనం అనంతరం ఇలా రావడం సవాల విసరడం మీ పెద్దరికానికి ఇంతవరకు గౌరవించామని ఉదయగిరి నీయబ్బ సొత్తు అని మమ్మల్ని ప్రశ్నించారని ఉదయగిరి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల నిర్మించారని అదంతా ఆయన గొప్పతనం మీదేమీ లేదని నీవు కరప్షన్ తో రాజకీయం చేశారని అందుకు నిదర్శనం నేనే మీకు నగదు ఇచ్చానని అలాంటివారు ఇలా మాట్లాడడం హాస్యపదంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ తాజుద్దీన్, వింజమూరు జడ్ పి టి సి గణపం బాలకష్ణ రెడ్డి ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, సుభహాన్ వింజమూరు దేవత విజయ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి మండల కో ఆప్షన్ నెంబర్ సుభాని, మాజీ మండల కన్వీనర్ మూలె సుబ్బారెడ్డి, అంబటి సుబ్బారెడ్డి తిరుమలాపురం ఎంపీటీసీ అంబటి భాస్కర్ రెడ్డి తిరుమలాపురం సర్పంచ్ కొల్లి బోయిన.కష్ణ పాల్గొన్నారు.

అల్లూరు వైసీపీలో హై డ్రామా..!

..ఓటమి భయంతో
తెరచాటు రాజకీయం
..చీకటిలో రహస్య
మంతనాలు

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలో గత కొంతకాలం నుంచి అధికార పార్టీ వైసీపీలో తీవ్ర హైడ్రామా కొనసాగుతోంది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీనియర్లను పక్కన పెట్టి తానే ఎమ్మెల్యేనంటూ అప్పటి నుంచి ఇప్పటివరకు కీలక భూమిక పోషిస్తూ తిరుగులేని చక్రవర్తిగా హవా సాగిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులను శాసిస్తూ కావలి నియోజకవర్గంలో భూ దందా సాగిస్తూ రౌడీ రాజకీయానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కోవూరు, కావలి పోలీసు అధికారుల సైతం ఆయన మాటే శాసనంగా భావిస్తూ కేసులను తప్పుదోవ పట్టించి ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయకుండా చేతివాటాన్ని ప్రదర్శించారు. పలు విషయాలలో జిల్లా ఉన్నతాధికారులకు ఆయన మాటే వేదం. అధికార దౌర్జన్యంతో తప్పుడు సంకేతాలు పంపి ఒక అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పరుచుకున్నారు. ఆ నేత గత స్మతులను నెమరు వేసుకుంటే అధికార పార్టీని అడ్డం పెట్టుకుని గ్రావెల్, మట్టి, ప్రభుత్వ భూ దందాలో బహిరంగంగా కోట్ల రూపాయలు



దోచుకున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో చక్రం తిప్పి అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులను కావలి ఎమ్మెల్యే సాక్షాత్తుగా బహిరంగంగా దుర్భాషలాడి పైశాచిక ఆనందాన్ని పొందడం జరిగింది. ఆ నేత కేవలం గత కొద్ది సంవత్సరాలలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లు సంపాదించడమే కాకుండా రెవెన్యూ సంపదను బహిరంగంగా కొల్లగొట్టారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల మార్చి 28న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 3వ విడత ఆసరా సంబరాలకు విచ్చేయగా ఆ నాయకుడు ఆదేశించడంతో కొంత మంది నేతలు కార్యక్రమానికి డుమ్మా కొట్టారు.పలు టీ స్టాల్ వద్ద ఈ సమస్య చర్చనీయాంశంగా మారింది.అధికార పార్టీ నేతలే ఈ వ్యవహారంపై బహిరంగంగా గుసగుసలాడుకోవడంతో ప్రజలు ఆసక్తిగా చర్చించుకున్నారు.

టిడిపిలో నాయకుల పోరు..!



ప్రజాశక్తి-కొండాపురం

మండల టిడిపిలో వర్గ పోరు తారాస్థాయికి చేరింది. టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిర్గతమైంది. ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే అనుచర వర్గం ఓవైపు అసమ్మతి వర్గం మరోవైపు మండల కేంద్రమైన కొండాపురంలో వేరు వేరు పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడంతో బహిర్గతమైంది. పోటా పోటీగా కార్యక్రమాలలో నిర్వహించారు. ఒకే ప్రాంతంలో రెండు పార్టీ కార్యాలయాలు ఉండడంతో మండలంలోని వేరు వేరు ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలకు ఎటు వెళ్లాలో అర్థం కాక తలలుపట్టు కున్నారు. ఎమ్మెల్యే గ్రూపులో యాదవ కష్ణయ్య చెరుకూరి వెంకటాద్రి పోల్ నేను రమేష్ ప్రస్తుతం మండల కన్వీనర్ మరి నేను ఓంకారం చాగంటి కష్ణ మరి కొందరున్నారు. అసమతి వర్గంలో సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ గంట నరసింహులు, మాజీ జెడ్‌పిటిసి దామా మహేశ్వరరావు, మాజీ కన్వీనర్ బోట్లగుంట హరిబాబు, పోలినేని చంద్రబాబు, జాగార్లమూడి శ్రీనివాసులు, కొమ్మి ప్రభాకర్, డి అశోక్ అలాంటి నాయకులు వేరువేరుగా ఏర్పాటుచేసిన టిడిపి కార్యాలయాలలో ఉన్నారు. కార్యకర్తలకు అందరూ ముఖ్య నాయకులే అవడం ఎక్కడికి వెళ్లాలోకొందరు కార్యకర్తలు ముఖం చాటు వేసుకునే పరిస్థితి ఏర్పడింది. సీనియర్ నాయకుడు గంట లక్ష్మీనరసింహులు ఇరు గ్రూపులను ఒకటి చేసేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో పార్టీకి ముప్పు తప్పదని కార్యకర్తలు కొందరు బహిరంగంగానే అంటున్నారు. ఇకనైనా ఇన్‌ఛార్జి బలి నేను కానీ జిల్లా నాయకులు కలుగజేసుకొని పరిస్థితి చక్కదిద్దకుంటే టిడిపి కంచుకోటగా ఉన్న కొండాపురం మండలం చిన్నాభిన్నమవుతుందని ఆ పార్టీ నాయకులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఇలాంటి చర్యలు ఎక్కడికి దారితీస్తాయోనని పార్టీ శ్రేణుల్లో అలజడి మొదలైంది. బుధవారం జరిగిన ఆవిర్భావ దినోత్సవం లో ఒక గ్రూపు మండల కేంద్రంలోని నాలుగు కూడళ్ల సెంటర్లో పార్టీ జెండాను ఎగరవేస్తే ఆదిమూర్తి పురంలోని ఇవాళ నేర్పించారు. ముందు రోజు రాత్రి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే క్రమంలో ఒకరి కార్యాలయాల ముందు ఒకరు ఫ్లెక్సీలు కట్టే ప్రయత్నం చేసి వాగ్వాదానికి దిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ఒక గ్రూపు బొల్లినేని ఫొటో వేసుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అసమ్మతి వర్గం ఆయన ఫొటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనిపై మండలంలో ఆ పార్టీ శ్రేణుల్లో ఏమి జరుగుతుందోనని పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఒకరు ఆదిమూర్తి పురంలో



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే మరొకరు చింతల్ దేవిలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు తటస్థంగా ఉన్న కార్యకర్తలు ఎక్కడికి వెళ్లకుండా వారి వారి గ్రామాలకు తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. జరుగుతున్న సంగతులను గుర్తించి అధిష్టానం వెంటనే ఎటువంటి నష్టం జరగక ముందే చర్యలు తీసుకుంటే మంచిదని పార్టీ శ్రేణులు వాపోతున్నారు.

అడవుల సంరక్షణకు ఏర్పాట్లు..!

..గ్రామస్తులను చైతన్య పరుస్తున్న
అటవీ శాఖ అధికారులు...
..మారుమూల గ్రామస్తులకు
వైద్యసదుపాయాలు
హర్షిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం అడవుల పరిరక్షణ, పెంపుదల కోసం ప్రజలలో ఐక్యతాభావం నెలకొల్పుతున్నారు. అడవులను నరకకుండా రక్షించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ అధికారులు అడవికి నిప్పు మానవాళికి ముప్పు అనే



మాట్లాడుతున్న అధికారి (ఫైల్)

కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా మండలంలోని అటవీ ప్రాంతాల గ్రామాలను గుర్తించి అడవికి నిప్పు మానవాళికి ముప్పు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చెట్లను నరకడం, నిప్పు పెట్టడం వంటి నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా అడవుల సం రక్షణపైగ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. అదే క్రమంలో ప్రభుత్వ వైద్యుల సమన్వయంతో మారు మూల పల్లెల పేద ప్రజలకు వైద్యం అందిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేసి, భోజనాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో సరిహద్దు గ్రామలైన చుంచులూరు, వెంకటాపురం, చాబోలు, సింగన పల్లి వంటి దట్టమైన అడవులు కలిగి ఉండే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అటవీ శాఖా ధికారులు అడవులలో లభ్యమయ్యే ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడం వాటిని కాపాడు కోవడం, ప్రకతి వైపరీత్యాలు సంభవిం చినప్పుడు అడవులలో ఉత్పత్తి అవుతున్న విలువైన పంటలను కాపాడుకోవడంతో పాటు కార్చిచ్చులు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అంశా లపై ప్రజలను, సిబ్బందిని చైతన్యపరిచారు. వన్యప్రాణుల సంరక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయటంతో పాటు వన్యప్రాణుల అపహరణ, వధించటం వంటి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అడవులు అన్యాక్రాంతం కాకుండా రిజర్వు ఫారెస్టులను ప్రతి గ్రామస్తులు బాధ్యతగా తీసుకోవాలని గ్రామస్తులను కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా మారుమూల పల్లె ప్రజలు అడవులపై అవగాహన కలిగి అటవీశాఖ అధికారులకు సహకరించాలి. అదే విధంగా జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్, ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామకొండా రెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్రబాబు, డి ఆర్ఓ రాజశేఖర్ గౌడ్‌బీబీట్ ఆఫీసర్లు శ్రీరామరాజు, శివకుమారి, సంపత్, సాయి కష్ణ, మండల వైద్యాధికారి గోపీనాథ్, ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సివి రమణయ్య, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.




పలుచోట్ల శ్రీరామనవమి వేడుకలు



బిట్రగుంటలో



కావలిలో



సీతారామపురంలో



వరికుంటపాడులో



ఇందుకూరుపేటలో



విడవలూరులో



ఆత్మకూరులో



కొడవలూరులో



కోవూరులో

ప్రజాశక్తి-వరికుంటపాడు

శ్రీరామనవమి సందర్భంగా పలు గ్రామాలలో గురువారం నవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయానికి వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వరికుంటపాడు, ఆంద్రా వారిపల్లి, కాకుల్లవారిపల్లిలో అశ్వ వాహనంపై శ్రీరామచంద్రుల గ్రామోత్సవం నిర్వహించారు. వచ్చిన యాత్రికులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

జలదంకి

మండలంలోని చినక్రాక ఎస్సీ కాలనీలో సీతారాముల స్వామి ఆలయంలో సీతారాములకు కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది .ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం అనంతరం శ్రీరామ ధర్మాన్ని గురించి ఆయన తెలియజేశారు. మండలంలోని అన్ని రామాలయాలలో ఘనంగా పూజలు నిర్వహించి 'భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు.

కావలి

స్థానిక అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ లోని వస్త్ర వ్యాపారులు శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామ కళ్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్‌లోని వస్త్ర దుకాణాలన్నీ మూసివేసి ఈకార్యక్రమంలో వస్త్రవ్యాపారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, తనసహచరులు, అనుచరులతో కలిసి పాల్గొన్నారు, ఈ సందర్భంగా అన్న ప్రసాదకార్యక్రమం నిర్వహించారు. అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, అమరా వెంకట సుబ్బారావు సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ కమిటీ సభ్యులు, వస్త్రవ్యాపారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సీతారామపురం

మండలంలోని 14 పంచాయతీలలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. గురువారం ఉదయం అన్ని దేవాలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సీతారాముల కళ్యాణం జరిపారు. అనంతరం దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం సమయాన స్వామి వారు ఎడ్ల బండ్లలో ఊరేగింపుగా గ్రామాలలో తిరిగి భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో పారువేట కార్యక్రమాలు జరిగాయి.

బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ శ్రీ కోదండ రామాలయంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎస్ ఆర్ కె స్కూల్ కరస్పాండెంట్ శ్రీ హరి బాబు, సాయి ,నేతాజీ ,జగన్ ,శేఖర్ ,శ్రీధర్, నవీన్, అలహరి సాయి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట

కొత్తూరులోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో స్థానిక వైసిపి నేత కైలాసం శ్రీనివాసులు రెడ్డి, లావణ్య దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కోత్తూరులోని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు రంగబాబు స్వామి,వెంకట శేషాచార్యులు ,కిషోర్ స్వామి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లేబూరు వెంకురెడ్డి భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్

మండలంలోని పలు రామాలయాలలో విశేష పూజలు శ్రీరాముని కళ్యాణాలు భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పంట వీధిలోని రామాలయం లో అర్చకులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నికరించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికపై ఉత్సవమూర్తులను గురువుదిర్చి విశేషంగా అలంకరించి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. భక్తులకు భారీగా విచ్చేశారు. నాగేంద్రపురంలోని సీతారాముల కళ్యాణం వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. పంట వీధి రామాలయంలో సీతారాములను గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. సుందరమ్మచే నిర్మించిన కోదండ రామాలయంలో సీతారాముల ఎదుర్కోలు వేడుక సీతారాముల కళ్యాణం వైభోగం నిర్వహించారు. ఆలయం పక్కనే ఉన్న కళ్యాణ మండపంలో సీతారాముల ఉత్సవమూర్తులను వేదికపై చేర్చి కల్యాణ కట్టాలను వివరిస్తూ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ పవన్ కుమార్ శర్మలో కళ్యాణ తంతు నిర్వహించారు. ప్రసాదాలు పంపిణీ చేశారు.

కొడవలూరు

మండలంలోని నార్త్ రాజుపాలెంలోని సత్రం వద్ద కొలువైయున్న శ్రీ సీతారాముల దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కన్నులపండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను పలురకాల పరిమళపుష్పాలతో అలంకరించి వేదపండితుల మంత్రోచ్చారణాలమధ్య మంగళవాయిద్యాలతో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు . భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు .

కోవూరు

పట్టణంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. గురువారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సీతారాముల కళ్యాణం జరిపారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. సాయంత్రం సమయాన స్వామి వారు ఊరేగింపుగా గ్రామాలలో తిరిగి భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో పారువేట కార్యక్రమాలు జరిగాయి.



గడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-అల్లూరు: మండలంలోని పడమర గోగులపల్లి గ్రామంలో గురువారం శ్రీరామ నవమి సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా పేల్చగా నిప్పు రవ్వలతో దాసరి వేణు అనే వ్యక్తికి సంబంధించిన గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న వెంటనే ఫైర్ స్టేషన్ అధికారులు వచ్చి మంటల ను ఆర్పి వేశారు.

ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని గురువారం నెల్లూరులోని వారి నివాసంలో కలిసి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాలు కప్పి అభినందించిన వారిలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట్ రమణమ్మ, 14వ వార్డు కౌన్సిలర్ పోడమేకల పెంచలయ్య, అప్పారావు పాలెం వైసీపీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు ,స్థానిక వైసీపీ నాయకులు తోకల వెంకటేశ్వర్లు , నలిశెట్టిశీనయ్య , చిల్లూరు వెంకటేశ్వర్లు , చిల్లూరు నవీన్ కష్ణ , కొండారెడ్డి , అబ్దుల్లా , గోగుల , మహేంద్ర , పూసల వెంకట రమణయ్య , ఖాజావలి , దిలీప్ లుఉన్నారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-సంగం: పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకోవాలని పై కార్యక్రమాన్ని మొదటగా జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. తదుపరి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులకు సన్మాన కార్యక్రమం చేశారు. పై కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బాణ శ్రీనివాసులు రెడ్డి, కొర్రపాటి మంజుల,తదితరులు పాల్గొన్నారు.

నేడు పురపాలక బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్: పట్టణంలోని శుక్రవారం ఉదయం గం.11.00ని లకు ఆత్మకూరు పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేస్తామని కమిషనర్ ఎం. రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశం అనంతరం మధ్యా హ్నం గం.12.00నిలకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.